


అవినీతిపై అక్షర సమరం

# మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక






ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 5 | సంచిక : 293 | శనివారం 16 ఆగస్టు 2025 | పేజీలు : 4 | వెల : 3/-


# ఆంధ్రాలో క్రికెట్ అభివృద్ధి లక్ష్యం





- ఏసీఏ ప్రతిష్ట మరింత పెంచే విధంగా కృషి
- గత 11 నెలలో ఏసీఏ ఎన్నో విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుంది
- మీడియా సమావేశంలో ఏసీఏ అధ్యక్షుడు ఎంపీ కేశినేని శివనాథ్, ఏసీఏ సెక్రటరీ రాజ్యసభ ఎంపీ సానా సతీష్
- ఏసీఏ నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా ఎంపీ కేశినేని శివనాథ్, రాజ్య సభ ఎంపీ సానా సతీష్ బాబు ఎన్నిక
- విజయవాడ క్లబ్‌లో ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ జనరల్ బాడీ మీటింగ్









THE ANDHRA CRICKET ASSOCIATION

**అంకుశం ప్రతినిధి**
**అమరావతి : ఆగస్టు 16**

ఆంధ్రాలో క్రికెట్ అభివృద్ధి ద్వేయంగా రాబోవు రోజుల్లో పని చేస్తామని రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో క్రికెట్ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు తయారుచేసి ముందుకు పోతామని ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ నూతన అధ్యక్షులు కేశినేని శివనాథ్ కార్యదర్శి సానా సతీష్ బాబు ప్రకటించారు ఆంధ్రాలో ఎంతోమంది ప్రతిభ ఉన్న యువ క్రికెటర్లు ఉన్నారని వారిని గుర్తించి ప్రోత్సహించడమే లక్ష్యంగా పనిచేస్తామని ముఖ్యంగా మౌలిక వసతులు పెంచేందుకు మైదానాలు పెంచేందుకు కృషి చేస్తామని ఇప్పటికే అనేక చర్యలు క్రికెట్ అభివృద్ధి కోసం తీసుకున్నామని రాబోవు రోజుల్లో మరిన్ని చర్యలు తీసుకుని ఆంధ్రలో క్రికెట్ రూపురేఖలు మారుస్తామని కేశినేని చిన్ని సానా సతీష్ బాబు తెలిపారు. రాబోయే మూడేళ్ల ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ద్వారా రాష్ట్రంలో క్రికెట్ ను మరింతగా అభివృద్ధి చేస్తామని, ఆంధ్ర క్రికెట్ - మిగతా2లో




# ఉద్యమాల నిప్పుకణిక గౌతు లచ్చన్న

.. బీసీల కోసం తన జీవితాన్ని అంకితం చేసుకున్న మహానుభావుడు లచ్చన్న

.. .. లచ్చన్న జయంతి వేడుకల్లో మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



**( అంకుశం, విజయవాడ, ఆగస్గ 16):**

సమాజంలో అసమానతలను తొలగించేందుకు డా. సర్ధార్ గౌతు లచ్చన్న చేసిన పోరాటాలు, రైతు బడుగు బలహీన వర్గాల కోసం చేసిన నిరసనలు, నిరాహార దీక్షలు, రైలురోకోలు ఆయన ధైర్యసాహసాలకు నిదర్శనమని, గౌతు లచ్చన్న పదవులు కోసం కాకుండా ప్రజల కోసం పోరాడారని అందుకే ఆయనను నేటికీ ఉద్యమాల నిప్పుకణికగా గౌరవంగా స్మరించుకుంటామని రాష్ట్ర వ్యవసాయ,సహకార, మార్కెటింగ్, పశుసంవర్ధక, మత్స్యశాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. డా. సర్ధార్ గౌతు లచ్చన్న 116 జయంతిని రాష్ట్ర ప్రభుత్వం బీసీ సంక్షేమ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో అధికారికంగా విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హజరై సర్ధార్ గౌతు లచ్చన్న విగ్రహానికి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ - మిగతా2లో

# పులివెందుల, ఒంటిమిట్ట పోలింగ్ సమాచారం ఇవ్వండి



**రాష్ట్ర ఎన్నికల సంఘానికి వైఎస్సార్‌సీపీ వినతి పత్రాలు**

**మొత్తం ఏడు అంశాలకు సంబంధించిన వివరాలు కావాలంటూ ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి లేఖలు**

**తాడేపల్లి**

ప్రజాస్వామ్యాన్ని పట్టపగలు ఖూనీ చేస్తూ, అత్యంత దారుణంగా, ఏకపక్షంగా నిర్వహించిన పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికలపై వైఎస్సార్‌సీపీ పోరాటం కొనసాగిస్తోంది. ఆ దిశలోనే ఆ రెండు ఎన్నికల పోలింగ్‌కు సంబంధించి.. "పోలింగ్ స్టేషన్లు, ఆయా ప్రాంగణాల సీసీ కెమెరా ఫుటేజ్, పలు ఘటనలకు సంబంధించిన వీడియో కవరేజ్, పోలింగ్‌కు సంబంధించిన వెబ్‌కాస్టింగ్, ఆ రోజు పోలింగ్ బూత్‌ల్లో కూర్చున్న ఏజెంట్ల పేర్లు జాబితా.. ..పోలింగ్ ఆఫీసర్ (పీఓ) డైరీ, ఫామ్-12. - మిగతా3లో

# చరిత్రను వక్రీకరిస్తున్న మోడీ

**ఆర్ ఎస్ ఎస్ మెప్పు కోసమే జోల పాడుతున్న మోడీ**

**పోలవరం నిర్వాసితుల సమస్యలపై దశలు వారి పోరాటం**

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ**



**అంకుశం ప్రతినిధి విజయవాడ ఆగస్ట్ 16:**

మోడీ ఆర్ ఎస్ ఎస్ జపం చేస్తున్నారని 79వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలలో తేట తెల్లమయ్యిందని, ఆయన చరిత్రను వక్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ అన్నారు. ఈ దేశాన్ని బ్రిటిష్ వారు పరిపాలిస్తున్న కాలంలో ఒక దోపిడీ దుర్మార్గమైన రాజ్యాంగం నడుపుతున్నటువంటి బ్రిటి సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా పోరాడిన పార్టీలు మూడే మూడు రాజకీయ పార్టీలు అని, వీటిలో మహాత్మా గాంధీ ఆధ్వర్యంలో భారత జాతీయ కాంగ్రెస్ పోరాడింది ఒకటి కాగా, మీగతారెండూ ఎర్రజెండా చేత పట్టుకున్న సిపిఐ అని ఆయన అన్నారు. అయితే నేడు మోడీ చరిత్రను విస్మరించి ఆర్ ఎస్ ఎస్ గురించి మాట్లాడుతున్నారని ఆయన అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత తాము జాతీయ జెండాను ఆమోదించడం - మిగతా2లో

# ఆంధ్రాలో క్రికెట్ అభివృద్ధి లక్ష్యం

-మొదటిపేజీ తరువాయి

అసోసియేషన్ ప్రతిష్ట మరింతగా పెంచుతామని ఏసీఏ కి నూతన అధ్యక్షుడిగా, కార్యదర్శి గా ఎన్నికైనా విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, రాజ్యసభ ఎంపీ సానా సతీష్ బాబు అన్నారు. తాడేపల్లిలోని విజయవాడ క్లబ్ లో శనివారం ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ప్రతినిధుల సమావేశం. జరిగింది. ఈ సమావేశంలో సభ్యులు 2025-2028కి సంబంధించిన నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఎకగ్రీవంగా ఎన్నికైన ఈ కమిటీకి అధ్యక్షుడిగా ఎంపీ కేశినేని శివనాథ్, సెక్రటరీగా సానా సతీష్ బాబు , కోశాధికారిగా దండమూడి శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ గా బి. విజయ్ కుమార్, కౌన్సిలర్ గా దండు గౌర్ విష్ణు తేజ్ ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల ప్రక్రియ ఎలాంటి పోటీ లేకుండా ఏకగ్రీవంగా సాగింది. ఈ సందర్భంగా ఏసీఏకి ఏన్నికైన నూతన కమిటీ సభ్యులు మీడియాతో మాట్లాడారు. ముందుగా ఏసీఏ అధ్యక్షుడు గా ఎన్నికైన ఎంపీ కేశినేని శివనాథ్ రాష్ట్ర కార్యదర్శి సానా సతీష్ బాబు మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన కమిటీ 2025-28 కాలపరిమితితో పనిచేస్తుందన్నారు. నూతన కమిటీలో తామందర్నీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు కమిటీ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు.రాష్ట్రంలో క్రీడాకారులకు మెరుగైన సౌకర్యాలు, వసతులు కల్పించడానికి కృషి చేస్తామన్నారు. అలాగే క్రీడాకారులు ఐపీఎల్ లో ఆడేందుకు కావాల్సిన సపోర్టింగ్ స్టాఫ్ తో పాటు కోచ్ లను నియమించే ఆలోచన చేస్తున్నట్లు తెలిపారు. ఏసీఏ ఆధ్వర్యంలో వైజాగ్ లో జరుగుతున్న ఆంధ్రా ప్రీమియర్ లీగ్ విజయవంతంగా సాగుతుందని తెలిపారు. ఇప్పుడిప్పుడే ఏసీఏ కు రాష్ట్రవ్యాప్తంగా క్రీడాభిమానుల ఆదరణ పెరుగుతుందని , రాబోయే మూడేళ్ళలో అసోసియేషన్ ప్రతిష్ట పెంచే విధంగా అపెక్స్ బాడీ నిర్ణయాలు తీసుకుంటుందని , ఏ నిర్ణయమైనా జనరల్ బాడీ లో వున్న ప్రతి సభ్యుడికి ఎటువంటి ఇబ్బంది లేని విధంగా తీసుకుంటామని ఎంపీ కేశినేని శివనాథ్ తెలియజేశారు.

అనంతరం సెక్రటరీగా ఎన్నికైన రాజ్యసభ ఎంపీ సానా సతీష్ బాబు మాట్లాడుతూ నూతన కమిటీ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు అపెక్స్ బాడీ లో ఉన్న అందరికీ ధన్యవాదాలు తెలిపారు. వైస్ ప్రెసిడెంట్ పదవి కి బండారు నరసింహారావు ఒక్కరే నామినేషన్ వేయగా, అధికార ధ్రువీకరణ పత్రాలు వివరాలు సరిగ్గా లేక పోవటం వల్ల నామినేషన్ తిరస్కరణకు గురైందని , వచ్చే నెల సెప్టెంబర్ లో వైస్ ప్రెసిడెంట్ ఎన్నికలు జరుగుతాయన్నారు.. గత 11 నెల కాలంలో ఏసీఏ ఎన్నో విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుందన్నారు. రాబోయే మూడేళ్ళ కాలంలో కూడా ప్లేయర్స్ ను పోటీలకు పంపడం, నిధులు, కోచ్ ల నియామకం, స్టేడియం ల అభివృద్ధి విషయంలో విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో ఏసీఏ మాజీ జాయింట్ సెక్రెటరీ, ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు కూడా పాల్గొన్నారు

# చరిత్రను వక్రీకరిస్తున్న మోడీ

-మొదటిపేజీ తరువాయి

లేదని ఆర్ ఎస్ ఎస్ ఆనాడే చెప్పిందని, అంబేద్కర్ రాజ్యాంగాన్ని కూడా తాము తిరస్కరిస్తున్నట్లు ప్రకటించిందన్నారు. ఈనాటికీ మోడీ పార్టీకి రాజ్యాంగం మీద నమ్మకం లేదని, తమకు ఎన్నికల్లో 400 సీట్లు ఇస్తే తాము రాజ్యాంగాన్ని మారుస్తామని మోడీ ప్రకటించారని, కానీ గత ఎన్నికల్లో చావు దెబ్బతినడంతో టిడిపి లాంటి పార్టీలతో పొత్తు కుదుర్చుకుని పరిపాలన సాగిస్తున్నారన్నారు. సెప్టెంబర్ నాటికి మోడీకి 75 సంవత్సరాలు నిండిపోతాయని, కనుక ప్రధాని పదవిలో వేరొకరిని కూర్చోబెట్టాలని ఆర్ ఎస్ ఎస్ డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో ఆర్ ఎస్ ఎస్ ను మచ్చిక చేసుకోవడానికి , వారి మెప్పు పొందడానికి సాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆర్ ఎస్ ఎస్ ను ఆకాశానికెత్తేశారని ఆయన విమర్శించారు. దేశంలో 25 శాతం పేదరికాన్ని తాము తగ్గించామని మోడీ ఘనంగా చెప్పుకుంటున్నారని, ఒక వేళ దేశంలో అంత పేదరికమే తగ్గితే ఉచితంగా అన్ని కోట్ల మందికి బియ్యం ఇతర సామాను ఎందుకిస్తున్నారని ఆయన ప్రశ్నించారు. మోడీ ప్రభుత్వంలో అదానీ, అంబానీలను పోషిస్తున్నారు తప్ప పేదరికం తగ్గలేదన్నారు. ఈ రోజు కష్ట జీవుల సమస్యలు తగ్గలేదని, వారి జీవన ప్రమాణాలు మారలేదన్నారు. ఇక పోలవరం విషయంలో నిర్వాసితులను నాశనం చేయాలన్న ఉద్దేశ్యంతో మోడీ ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. నిర్వాసితులకు నష్ట పరిహారం తగ్గించడానికి పోలవరం ఎత్తును తగ్గించాలని చూస్తున్నారని, అందువల్ల పోలవరం భవిష్యత్ లో ఒక బ్యారేజ్ గా మిగిలి పోతుందని తప్ప మరోటి కాదన్నారు. ఆయా ప్రాంతాలలోని గిరిజనులు ఏటా జూన్ నెలనుంచి మూడు నెలలు నీటిలోనే మగ్గుతున్నారన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ పేదలను మోసం చేస్తున్నాయని, పోలవరం ఎత్తు తగ్గిస్తామని మోడీ చెబుతుంటే దానికి చంద్రబాబు మాట్లాడడం లేదన్నారు. అలాగే బాబు చెబుతున్న బనకచర్ల ప్రాజెక్టు ఓ అంబక్ ప్రాజెక్టు అని అన్నారు. ఏమైనప్పటికీ , నీటి పారుదల ప్రాజెక్టులపై ప్రయివేటు వ్యక్తుల పెత్తనాన్ని తాము సహించేది లేదన్నారు. ఈ ప్రాజెక్టుకు రెండు లక్షల కోట్లు రూపాయలు అవసరమని, వాటిలో లక్ష కోట్ల రూపాయలు ప్రయివేటు వ్యక్తుల నుంచి తీసుకుంటే, ఇక ప్రయివేటు వ్యక్తులు నీరెలా ఇస్తారని ఆయన ప్రశ్నించారు. అలాగే బాబు ప్రవేశ పెట్టిన ఉచిత బస్సు పథకాన్ని తాము హర్షిస్తున్నామని, కానీ దానిని అమలు చేయడానికి ఇంకా అదనంగా మూడు వేల బస్సులు, పది వేల సిబ్బంది అవసరమవుతారన్నారు. అలా ఉన్నపుడే స్త్రీ శక్తి పథకాన్ని పూర్తిగా అమలు చేయవచ్చన్నారు. అలాగే తమ పార్టీ ప్రస్తుతం పేద బలహీన వర్గాల వర్గాల వారికి ఇళ్ళ స్థలాల కోసం ఉద్యమిస్తుందన్నారు. పట్టణాలలో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాలలో మూడు సెంట్లు ఇచ్చి , ఐదు లక్షల రూపాయలు ఇళ్ళ నిర్మాణానికి ఇవ్వాలని తాము పోరాడుతున్నామన్నారు. అయితే బాబు దాని ఊసు ఎత్తడం లేదన్నారు. అలాగే మోడీ, బాబు అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించిన పాపాన పోలేదని, నేడు రాష్ట్రంలోని ఏ కార్యాలయం చూసినా అవుట్ సోర్సింగ్ సిబ్బందే కనిపిస్తున్నారన్నారు. అలాగే రాష్ట్రం గొడ్డు పోయినట్లు నేడు పేరున్న యూనివర్శిటీల పేర్లు వినిపించడం లేదని, కేవలం ప్రయివేటు యాజమాన్యాల చేతులలో ఉన్ననారాయణతో పాటు ఇతర ప్రయివేటు యూనివర్శిటీల పేర్లే వినిపిస్తున్నాయంటే మన పాలకులు ప్రయివేటు వ్యక్తులకు మన రాష్ట్రాన్ని ఏ విధంగా అమ్మేస్తున్నారో అవగతమవుతుందన్నారు.. అలాగే నిరుద్యోగులకు ఇస్తానన్న నిరుద్యోగ భృతి వెంటనే ఇచ్చి, వారికి ఉద్యోగావకాశాలు కల్పించాలన్నారు. బాబు ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను సంపూర్ణంగా అమలు చేయాలన్నారు. అలా కాని పక్షంలో తాము ఉద్యమించక తప్పదన్నారు. అలాగే కేంద్రంలో మోడీ ప్రభుత్వం ఈవిఎంల అవకతవకలకు పాల్పడి పాలన సాగిస్తుందని, దీనికి అనేక ఉదాహరణలు చెప్పవచ్చన్నారు. ఎలక్షన్ కమిషన్ వాస్తవాలు బయట పెట్టడానికి భయపడుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా తాము త్వరలో చండీగడ్ లో జాతీయ స్థాయిలో నిర్వహించనున్న సమావేశాలలో ఓ కార్యాచరణ రూపొందిస్తామన్నారు. ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు కె వి వి ప్రసాద్, జిల్లా కార్యదర్శి తాటిపాక మధు, సహాయ కార్యదర్శి కె రాంబాబు, నగర కార్యదర్శి వి కొండలరావు సహాయ కార్యదర్శి లు సప్ప రమణ, పి లావణ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు అల్లం వేంకేశ్వరావు, చి హెచ్ సునీల్, పి త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు

# టీడీపీది బలమా..బలుపా...

**కడప :** పులివెందుల జడ్పీటీసీని అధికార టీడీపీ కైవశం చేసుకుంది. ఇది జగన్‌కు ఎదురు దెబ్బ అని వైసీపీ మరింత నీరసించిపోతుందని టీడీపీ శ్రేణులు సంబరపడుతున్నాయి. పులివెందుల గడ్డా ఇకపై జగన్ అడ్డా కాదని వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఇదే సీన్ రిపీట్ అవుతుందని జోస్యం చెబుతున్నాయి. ఇదంతా దొంగ ఓట్లతో సాధించిన విజయమని కచ్చితంగా నిజమైన ఓట్లతో తాము గెలిచి చూపిస్తామని వైసీపీ శపథం చేస్తోంది. ఇంతకీ ఈ విజయాన్ని ఎలా చూడాలి. ఇది టీడీపీ బలానికి ప్రతీకనా లేకా కేవలం వాపేనా అనేది పరిశీలిద్దాం. పులివెందుల అంటేనే వైఎస్ కుటుంబానికి అడ్డా. పార్లమెంట్ ఎన్నికల నుంచి సర్పంచ్ ఎన్నికల వరకు ఆ ఫ్యామిలీయే శాసిస్తుంది. వారు ఎవర్ని నిలబెడితే వాళ్లకే జనం ఓట్లేస్తారు. ఇది అక్కడ ప్రజల ప్రేమాభిమానాలకు నిదర్శనమని వైసీపీ నేతలు చెబుతుంటారు. కానీ అక్కడ ప్రజలకు స్వేచ్ఛ లేకుండా భయపెట్టి ఇలాంటి ప్రొజెక్షన్ ఇస్తుంటారని ప్రత్యర్థుల ఆరోపణ. ఏమైనా సరే ఇప్పటి వరకు వైఎస్ కుటుంబాన్ని దాటి వేరే వ్యక్తులు ఆ ప్రాంతంలో గెలించింది లేదు. అలానే జడ్పీటీసీ కూడా ఆ కుటుంబ ఆధిపత్యం సాగుతూ వచ్చింది. కానీ తొలిసారి ఈ ఉపఎన్నికల్లో టీడీపీ జెండా ఎగరింది. దాదాపు 30 ఏళ్ల తర్వాత పులివెందుల జడ్పీటీసీలో సైకిల్ బెల్ మోగింది. దశాబ్దాలుగా కొనసాగుతున్న వైఎస్ కుటుంబ ఆధిపత్యానికి ఇది ఎదురుదెబ్బే అనొచ్చు. పులివెందుల జడ్పీటీసీగా ఉన్న తుమ్మల మహేశ్వర్‌రెడ్డి 2023లో ఓ ప్రమాదంలో మృతి చెందారు. అందుకే ఈ స్థానం కోసం ఉప ఎన్నిక జరిగింది. అధికారంలో ఉన్న టీడీపీ, అధికారం కోల్పోయిన వైసీపీ రెండు పార్టీలు కూడా ఈ పులివెందల జడ్పీటీసీ ఉపఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. హోరాహోరీగా ప్రచారం చేశాయి. ఒకరిపై ఒకరు తీవ్ర విమర్శలు చేసుకున్నారు. పులివెందుల గడ్డ వైసీపీ అడ్డా అంటూ ఆపార్టీ రాష్ట్ర స్థాయి నేతలంతా వచ్చి ప్రచారం చేశారు. పులివెందుల అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి వ్యూహాన్ని ఈ ఎన్నికల నుంచే అమలు చేయాలని భావించి టీడీపీ అందుకు తగ్గట్టుగా ప్లాన్ చేసింది. ఈ ఎన్నికల పూర్తి బాధ్యతను ఇద్దరు మంత్రులు, ఇతర సీనియర్ నేతలపై పెట్టింది. నిత్యం వారు పులివెందుల ప్రజల్లోనే ఉంటూ గెలుపు ప్రణాళికలను అమలు చేసారు. జగన్‌కు వ్యతిరేకంగా ఉన్న వర్గాలను చేరదీశారు. వైఎస్ కుటుంబంలోనే జగన్ అంటే పడని వారిని తమవైపు తిప్పుకున్నారు. ఇలా ఆరు నెలలుగా అక్కడ ఆపరేషన్ పులివెందుల చేపట్టారు. అందుకు తగ్గ ఫలితాన్ని రాబట్టారు. అధికారులను, పోలీసులను విచ్చలవిడిగా పార్టీ కార్యకర్తల మాదిరిగా వాడుకున్న టీడీపీ పులివెందులలో అరాచకంగా ఎన్నికలు నిర్వహించిందని వైసీపీ ఆరోపించింది. నిజమైన



ఓటర్లు ఓట్లు వేసుకోలేని విధంగా బూత్ క్యాప్చర్ చేసిందని మండిపడింది. అందుకు తగ్గట్టుగానే కొందరు వ్యక్తులు మీడియాతో మాట్లాడించారు. అటు టీడీపీ కూడా వాళ్లకు కౌంటర్ ఇచ్చింది. దశాబ్దాలుగా ప్రజలను, నాయకులను బెదిరించి ఏకగ్రీవాలు చేసుకుంటూ వచ్చిన వైసీపీ ఇప్పుడు ఎన్నికలు జరుగుతుంటే తట్టుకోలేకపోతోందని మండిపడింది. వైసీపీ అరాచకాలను పోలీసులు అడ్డుకోవడంతో ప్రజలంతా ప్రశాంతంగా వచ్చి ఓటు వేశారని అన్నారు. ఇంకా చాలా మంది రావాల్సి ఉండేదని కానీ వైసీపీ నేతల బెదిరింపులకు భయపడిపోయారని అంటోంది. పులివెందులలో టీడీపీ అరాచకాలు చేస్తోందని ఆరోపిస్తున్న వైసీపీ నేతలకు గతాన్ని గుర్తు చేస్తున్నారు రాజకీయ విశ్లేషకులు. గత స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ప్రాంతంలో కూడా ప్రత్యర్థులు కనీసం నామినేషన్ వేసే అవకాశం లేకుండా చేశారని చెబుతున్నారు. నాడు వైసీపీ నేతలు చేసింది తక్కువ కాదని చెబుతున్నారు. నాడు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రచారానికి వెళ్లినా కూడా రానివ్వకుండా చేసిన విషయాన్ని మర్చిపోతే ఎలా అని ప్రశ్నిస్తున్నారు. పులివెందులలో విజయం సాధించిన టీడీపీ వచ్చే ఎన్నికలలో అసెంబ్లీలో గెలుస్తామని చెప్పడం అతి విశ్వాసం అవుతుంది. ఎందుకంటే గత స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా వైసీపీ ఇలాంటి ప్రయత్నం చేసి బోల్తా పడింది. కుప్పంలో అన్ని లోకల్ బాడీ ఎన్నికల్లో విజయం సాధించింద. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో చంద్రబాబు ఓడిపోతారని ప్రచారం చేసింది. అప్పుడు మంత్రిగా ఉన్న పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అక్కడే మకాం వేసి చంద్రబాబును దెబ్బతీసేందుకు ప్రయత్నించారు. కానీ అసెంబ్లీ ఎన్నికలు వచ్చేసరికి సీన్ తిరిగబడింది. కుప్పంలో కాదు రాష్ట్రవ్యాప్తంగా వైసీపీని ప్రజలు తిరస్కరించారు. కేవలం 11 సీట్లే కట్టబెట్టారు. ఆ విషయాన్ని టీడీపీ నేతలు గుర్తు పెట్టుకొని మసులుకోవాలని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల జయాపజయాలు కేవలం స్థానికంగా ఉండే రాజకీయ సమీకరణాలను ఆధారంగా చేసుకొని ఉంటాయి. అంతే కాకుండా అధికారంలో ఉన్న పార్టీకి కొద్దోగొప్ప అనుకూలంగా ఉంటాయి. అంత మాత్రాన నాలుగేళ్ల తర్వాత జరగబోయే ఎన్నికల్లో విజయం సాధిస్తామని చెప్పుకోవడం అతి విశ్వాసం అవుతుంది. ఈ దెబ్బకు వైసీపీ ఢీలా పడుతుందని ఆ పార్టీ పని అయిపోయిందనే ఆలోచన సరికాదని అంటున్నారు. గత లోకల్ బాడీ ఎన్నికల్లో కూడా టీడీపీ పని అయిపోయిందని వైసీపీ నేతలు స్టేట్మెంట్‌లు పాస్ చేశారు. ఇప్పుడు వారంతా ఏ పరిస్థితుల్లో ఉన్నారో అందరికీ తెలిసిందే. ఈ విజయం మెట్టుగా ఉపయోగపడుతుంది. అలానే చూడాలని అంటున్నారు

## ఉద్యమాల నిప్పుకణిక గౌతు లచ్చన్న

-మొదటిపేజీ తరువాయి

ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్రలో గౌతు లచ్చన్న పేరు ఒక అజరామరం అని, సామాజిక న్యాయం కోసం, అణగారిన వర్గాల కోసం, రైతు కూలీల కోసం, వెనుకబడిన వర్గాల కోసం తన జీవితాన్ని అంకితం చేసుకున్న మహానుభావుడు లచ్చన్న అని అన్నారు. తెలుగునాడు స్వాతంత్ర్యం కోసం పోరాడిన రోజుల నుండే ఆయన జీవితానికి ఉద్యమాలే పునాది. సాదాసీదా కుటుంబంలో పుట్టినా, లక్ష్యమున్న నాయకుడిగా ఎదిగి, న్యాయం కోసం కఠినంగా నిలబడిన "సర్దార్" అన్న బిరుదును ప్రజలే అందచేశారని తెలిపారు. రాజకీయాల్లో ఎప్పటికీ మాయమవని ఒక వెలుగుదీపంలా ఆయన కీర్తి నిలిచిపోయిందని, నిజాయితీ, అంకితభావం, ధైర్యం ఈ మూడు గౌతు లచ్చన్న వ్యక్తిత్వానికి ప్రతిరూపాలని అన్నారు. ప్రజల కోసం నిరంతరం కృషి చేసిన లచ్చన్న , యావత్ జాతికి ఒక స్ఫూర్తి ప్రదాత అని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. సమాజంలో సమానత్వం, న్యాయం, మానవత్వం బలంగా స్థిరపడతాయి. ఆయన ఆలోచనలు, ఆయన పోరాట పటిమ కొత్త తరానికి ప్రేరణగా నిలుస్తాయి. ఆధునికత, గ్లోబలైజేషన్ ప్రభావంతో మారుతున్న విలువల మధ్య యువతకు దిశా నిర్దేశం కావలసిన సమయం ఇది. అలాంటి సందర్భంలో గౌతు లచ్చన్న జీవితం ఒక మార్గదర్శక దీపం. ఆయన కృషి ద్వారా సమాజం కోసం త్యాగం అంటే ఏమిటో, నిజమైన ప్రజాసేవ అంటే ఏమిటో తెలుసుకోవచ్చు. సమాజంలో శాశ్వత మార్పు రావాలంటే త్యాగం, పట్టుదల, నిజాయితీతో కూడిన నాయకత్వం అవసరం. అలాంటి అసమాన్య నేతలలో ఒకరు సర్ధార్ గౌతు లచ్చన్న. ఆయన జీవితమంతా పేదల కోసం, కూలీల కోసం, వెనుకబడిన వర్గాల కోసం అంకితమైంది. సాధారణ కుటుంబం నుండి వచ్చినా, సమాజంలో న్యాయం నెలకొల్పడమే తన కర్తవ్యమని భావించి, అన్యాయానికి ఎదురు నిలిచిన ధైర్యవంతుడు ఆయన. గౌతు లచ్చన్న జీవితం ఒక ఉద్యమ గాథ. సామాన్య ప్రజల కోసం, బలహీన వర్గాల హక్కుల కోసం ఎన్ని కష్టాలు వచ్చినా వెనక్కి తగ్గని స్వభావం ఆయనకు ఉన్నది. రాజకీయాలు ఆయనకు అధికారం కోసం మార్గం కాదు, సేవ కోసం వేదిక. సమాజంలో సమానత్వం నెలకొల్పడమే ఆయన ప్రధాన ఆశయం అని అన్నారు. రైతు పట్ల ఆయనకున్న అనుబంధం అంతులేనిది. రైతు హక్కుల కోసం న్యాయస్థానాల వరకు వెళ్లి పోరాడిన వ్యక్తి ఆయనే. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడాలంటే రైతే బలపడాలని ఆయన ఎప్పుడూ నమ్మారు. పేద కూలీలకు, శ్రామికులకు, గిరిజనులకు ఎప్పటికీ అండగా నిలిచిన నాయకుడు. స్వాతంత్ర్యం వచ్చాక లచ్చన్న లక్ష్యం పేదల సంక్షేమం. రైతులు, కూలీలు, గిరిజనులు, వెనుకబడిన వర్గాలు వీరందరికీ న్యాయం చేయడమే ఆయన జీవన ధ్యేయం. పదవుల కోసం ఆయన పోరాడలేదు, ప్రజల కోసం పోరాడారు. అసెంబ్లీలో, పార్లమెంటులో ఎన్ని సార్లు ఎన్నికైనప్పటికీ, ఆయన గళమెత్తింది ఎప్పుడూ బలహీన వర్గాల కోసం మాత్రమే. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ఆయన చేసిన దృఢ సంకల్ప పోరాటానికి, ఆయనకు 'సర్దార్' బిరుదు లభించింది. జెంటిల్మెన్ అగ్రిమెంట్ సమయంలో తెలంగాణ ప్రాంతానికి హామీలు ఇవ్వడంలో ఆయన చూపిన కట్టుబాటు ఆయన దూరదృష్టిని తెలియజేస్తుంది. పదవులు కోల్పోయే పరిస్థితి వచ్చినా ఆయన వెనక్కి తగ్గలేదు. ఇది నిజమైన నాయకత్వానికి ఉదాహరణ. ఆయన జీవితం ఒక ప్రజాసేవా గాథ. తోటపల్లి జలాశయానికి ఆయన పేరు పెట్టడం చిన్న విషయం కాదు, ఆయన చేసిన కృషి ఎంత గొప్పదో రాష్ట్రం గుర్తించిన చిహ్నం. ప్రజాస్వామ్యం అంటే ప్రజలే కేంద్రబిందువు అని ఆయన ఎప్పటికీ నమ్మారు. అధికారంలో ఉన్నా, లేకపోయినా, ఆయన జీవితం అంతా ప్రజల కోసం అంకితం అయింది. సుదీర్ఘ కాలం శాసనసభ్యులుగా పనిచేసి ప్రజల కష్టాలను తీర్చారని అన్నారు. 1978లోనే చట్టసభలో ప్రతిపక్ష నేతగా ఉన్నారని, పిఏసి ఛైర్మన్‌గా, మంత్రిగా, ప్రజా నాయకుడిగా విశేష సేవలను అందించారని తెలిపారు. ఆయన తరం నాయకులు ఎన్ని కష్టాలు పడినా ప్రజల కోసం వెనక్కి తగ్గలేదు. అందుకే ఆయన పేరు రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయింది. ప్రజల కోసం పదవులు కాకుండా, ప్రజల కోసం త్యాగం చేయడం ఎలా ఉండాలో గౌతు లచ్చన్న గారు చూపించారు. ఎన్జీ రంగా గారి కోసం పార్లమెంట్ స్థానానికి రాజీనామా చేసి అదే స్థానంలో ఎన్జీ రంగా ను గెలిపించుకొని గురుభక్తిని చాటుకున్నాడని కొనియాడారు. ఆయన త్యాగస్ఫూర్తి, సేవాసంకల్పం, ప్రజానుకూల ఆలోచనలు మనందరికీ చిరస్మరణీయాలు. తన జీవితాంతం, ఆయన దేశానికి అంకితభావంతో సేవ చేశారని, యువతకు ప్రేరణగా నిలిచారని అటల్ బీహారి వాజ్‌పేయి కూడా పేర్కొన్నారని తెలిపారు. ప్రకాశం పంతులు, బెజవాడ గోపాలరెడ్డి మంత్రివర్గంలో మంత్రి పదవి నిర్వహించిన లచ్చన్న, మద్యపాన నిషేధం విషయంలో ప్రకాశం పంతులుతో విభేదించి, అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టి, ప్రకాశం ప్రభుత్వ పతనానికి కారణభూతుడయ్యాడు.

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తూ వస్తోంది. ముఖ్యంగా బీసీ వర్గాల అభ్యున్నతికి చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుని, వారిని రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాల్లో బలోపేతం చేసే దిశగా కట్టుబడి ఉంది. తెలుగుదేశం స్థాపకుడు నందమూరి తారకరామారావు తొలిసారిగా బీసీలకు గౌరవప్రద స్థానాలు కల్పించి, వారికి రాజకీయ శక్తి ఇచ్చారు. ఆ మార్గాన్ని సీఎం నారా చంద్రబాబు నాయుడు మరింత బలపరుస్తూ, బీసీ కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీ రుణాలు, వృత్తుల వారీగా అభివృద్ధి పథకాలు, విద్యార్థులకు ప్రత్యేక కోచింగ్ సెంటర్లు, హాస్టళ్లు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించారు. ప్రతి రంగంలోనూ బీసీలకు సమాన అవకాశాలు కల్పించడం తెలుగుదేశం పార్టీ ప్రధాన లక్ష్యం. బీసీల పురోగతి లేకుండా సమాజ పురోగతి అసాధ్యం. బీసీల అభివృద్ధి కోసం తెలుగుదేశం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుంది అని పార్టీ మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమం శాఖ మంత్రి ఎస్. సవిత, రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, గనులు, భూగర్భ జల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, విజయవాడ ఎంపీ కేసినేని చిన్ని, పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష, విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమ,పెడన ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్, బీసీ సంఘ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత బస్సు కేవలం ప్రయాణం కాదు

-మొదటిపేజీ తరువాయి

ప్రారంభించడం గర్వంగా ఉందని మంత్రి నారా లోకేష్ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. ఎక్స్ లో చేసిన పోస్టులో ఇలా రాసుకొచ్చారు. ఉచిత బస్సు టికెట్ అనేది నమ్మకానికి నిదర్శనం... స్వేచ్ఛకు, గౌరవానికి ప్రతీక. ఇది ప్రయాణం కాదు ఓ కదలిక, స్వేచ్ఛాయుత, సమాన అవకాశం. స్త్రీ శక్తి ద్వారా ఏపీ ప్రభుత్వం మహిళల సాధికారితకు పట్టంకట్టింది. సోదరసోదరీమణులారా...ఈ ప్రయాణాన్ని వేడుకగా నిర్వహించుకుందాం. మీ ఫ్రీ బస్సు టికెట్ తో సెల్ఫీ దిగి ఈ ప్రపంచానికి సాధికారిత అంటే ఎలా ఉంటుందో చూపించండి అంటూ ట్వీట్ చేశారు. రాష్ట్రంలో సుమారు 2.62 కోట్ల మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం ద్వారా లాభం చేకూరనుంది. ఈ పథకం కోసం ప్రభుత్వం ప్రతి నెలా రూ.162 కోట్లు, సంవత్సరానికి దాదాపు రూ.1,942 కోట్లు ఖర్చు చేస్తోంది. పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ వంటి అన్ని బస్సుల్లో మహిళలు ఎక్కడికైనా, ఎంతదూరమైనా రూపాయి కూడా చెల్లించకుండా ప్రయాణించవచ్చు. ప్రస్తుతం ఏపీఎస్ఆర్టీసీ 11,449 బస్సులను నడుపుతుండగా, వాటిలో 8,458 బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించారు. అంటే సుమారు 74 శాతం బస్సుల్లో స్త్రీ శక్తి పథకం కింద మహిళలు ఎలాంటి ఛార్జీలు లేకుండా వెళ్ళే వీలు ఉంటుంది.

## పులివెందుల, ఒంటిమిట్ట పోలింగ్ సమాచారం ఇవ్వండి

-మొదటిపేజీ తరువాయి

ఫామ్-32 ఈ ఏడు అంశాల పూర్తి వివరాలు, సమాచారం ఇవ్వాలంటూ రాష్ట్ర ఎన్నికల సంఘాని(ఎస్ఈసీ)కి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి వేర్వేరుగా రెండు (పులివెందుల, ఒంటిమిట్ట) వినతిపత్రాలు పంపించారు. వీలైనంత త్వరగా ఆ వివరాలు, పూర్తి సమాచారం ఇవ్వాలి" అని లేఖల్లో లేళ్ల అప్పిరెడ్డి విజ్ఞప్తి చేశారు. పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికలు ప్రకటించిన నాటి నుంచి అధికార పక్షం చేసిన అరాచకాలు, వారికి వత్తాసు పలుకుతూ పోలీసులు వ్యవహరించిన తీరుపై వైఎస్సార్‌సీపీ ప్రత్యక్షంగానూ, లేఖల ద్వారానూ మొత్తం 35 పర్యాయాలు ఎస్ఈసీకి వినతిపత్రాలు అందజేసింది. ఫిర్యాదు చేసింది. ఎన్నికలకు వారం రోజుల ముందు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ రమేష్‌యాదవ్, పార్టీ నాయకుడు వేల్పుల రామలింగారెడ్డిపై హత్యాయత్నం జరిగింది. దానిపై ఆధారాలతో సహా ఎస్ఈసీకి వైయస్సార్‌సీపీ ఫిర్యాదు చేసింది. అయినా ఎస్ఈసీ పట్టించుకోలేదు. ఇక ఎన్నికల రోజున ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ, తెల్లవారుజాము నుంచే అన్ని పోలింగ్ బూత్‌లు స్వాధీనం

# అనంతపురం, కర్నూలు జట్ల విజయం

- బ్యాటింగ్ లో రాణించిన శిరీష, కుశల్యా భాయ్, నేహా, అనూష, అర్షియా
- బౌలింగ్ లో రాణించిన శ్రీనవ్య, చక్రీక, మన్విత, హౌజియా, ప్రవల్లిక రెడ్డి





అంకుశం స్పోర్ట్స్ ప్రతినిధి అనంతపురం ఆగస్టు 16: ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ సౌత్ జోన్ సీనియర్ ఉమెన్స్ ఇంటర్ డిస్ట్రిక్ట్ క్రికెట్ టోర్నమెంట్ లీగ్ మ్యాచ్ లో నెల్లూరు జట్టుపై అనంతపురం జట్టు 9 వికెట్లతో ఘన విజయం సాధించింది అనంతపురం ఆర్డిటి క్రీడా మైదానంలోని రాయలసీమ క్రికెట్ గ్రౌండ్ లో అనంతపురం, నెల్లూరు మ్యాచ్ లో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న నెల్లూరు 38.5 ఓవర్లలో 112 పరుగులకే ఆలౌట్ ఆయింది నెల్లూరు బ్యాటర్లు సహర్ (30) షైక్ సుహాన (26) పరుగులు మినహా మిగిలిన బ్యాటర్లు ఎవరు రాణించలేదు అనంతపురం బౌలర్లు చక్రీక 3, మన్విత 2, హన్సిరెడ్డి, నందిని, హరిత ఒక్కో వికెట్ తీసుకున్నారు అనంతపురం 17.4 ఓవర్లలో ఒక వికెట్ నష్టపోయి 114 పరుగుల చేసి 9 వికెట్లతో విజయం సాధించింది. అనంతపురం ఓపెనింగ్ బ్యాటర్లు నేహా 60 బంతుల్లో 10 ఫోర్లతో 56 పరుగులు అర్ధసెంచరీ చేసి నాటౌట్ గా నిలవగా, అర్షియ 45 బంతుల్లో 8 ఫోర్లతో 46 పరుగులు తీసి జట్టుకు విజయాన్ని అందించారు వీరిద్దరూ మొదటి వికెట్ కు 102 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. నెల్లూరు బౌలర్ భావన రెడ్డి ఒక వికెట్ తీసుకుంది ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ గా చక్రీక ఎంపికైంది

**కడప వర్సెస్ కర్నూలు**

కడప పై కర్నూలు 5 వికెట్లతో విజయం సాధించింది ఆర్డీటీ క్రీడామైదానంలోని అనంతపురం క్రికెట్ గ్రౌండ్లో కడప, కర్నూలు మ్యాచ్ లో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న కడప 49.3 ఓవర్లలో 194 పరుగులకు ఆలౌట్ అయ్యారు కడప బ్యాటర్ శిరీష 97 బంతుల్లో 11 ఫోర్లతో 94 పరుగులు, ప్రశంస 16, శరణ్య 11 పరుగులు తీశారు, కర్నూలు శ్రీనవ్య 3 వికెట్లు, ఫౌజియా 2, ప్రవల్లిక రెడ్డి 2, సుష్మ, మైథిలి ఒక్కొక వికెట్ తీసుకున్నారు. 195 పరుగుల లక్ష్యాన్ని కర్నూలు 37.5 ఓవర్లలో ఛేదించి కడప పై 5 వికెట్లతో గెలుపొందారు. కుశల్యా బాయ్ 96 బంతుల్లో 12 ఫోర్లతో 70 పరుగులు, అనూష 34 బంతుల్లో 9 ఫోర్లతో 51 పరుగులు, రాజియా 24 పరుగులు తీశారు కడప బౌలర్లు తను 2, పశ్యంతి ఒక వికెట్ తీసుకున్నారు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ గా శ్రీనవ్య నిలిచింది. ఈ మ్యాచ్ లను అంధ్ర మహిళ క్రికెట్ మేనేజర్ మచ్చా రామలింగారెడ్డి పర్యవేక్షించారు

**రేపటి మ్యాచ్ ల వివరాలు**

ఆగస్టు-17: కడప వర్సెస్ అనంతపురం (అనంతపురం క్రికెట్ గ్రౌండ్)

ఆగస్టు-17 :కర్నూలు వర్సెస్ చిత్తూరు (రాయలసీమ క్రికెట్ గ్రౌండ్)

## మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన శ్రీ కృష్ణాష్టమి మహోత్సవం!



**అంకుశం న్యూస్ ధర్మవరం ఆగస్టు 16:** పట్టణంలోని యాదవ వీధిలో గల శ్రీ జయ కృష్ణ స్వామి దేవస్థానంలో శ్రీ కృష్ణాష్టమి మహోత్సవ వేడుకలు ఆలయ కమిటీ, పట్టణ మండల యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఉదయం గోపూజ, అర్చన, గ్రామోత్సవం, ఉట్టి కొట్టు కార్యక్రమం అంగరంగ వైభవంగా తల్లిదండ్రులు, వారి పిల్లలు, యాదవ వీధి ప్రజలు నడుమ అత్యంత వైభవంగా నిర్వహించుకున్నారు. పిల్లలకు శ్రీకృష్ణుని, గోపికల వేషధారణ అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ధర్మవరం ఎమ్మెల్యే, రాష్ట్ర, వైద్య,ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం చిన్నారులు వేసుకున్న వేషధారణకు ముద్దులైనారు. తదుపరి ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని స్వయంగా తిలకించి వారి సంతోషాన్ని ప్రకటించారు. ఇటువంటి కార్యక్రమాలు హిందూ సాంస్కృతిక సంప్రదాయాలకు కీలకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఆఫీస్ ఇంచార్జి కగ్గోలుహరీష్ బాబు, రాష్ట్ర చేనేత బీజేపీ నాయకులు గిర్రాజు నాగేష్, తదితరులు యాదవ సంఘం కుల బాంధవులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మండపేట ఆపిల్ ప్లే స్కూల్ లో ఘనంగా శ్రీ కృష్ణా జన్మాష్టమి వేడుకలు



**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఆగస్టు 16:** గోకుల కృష్ణా గోపాల కృష్ణ మాయలు చాలయ్య అంటూ చిన్నారులు సందడి చేశారు. మండపేట ఆపిల్ ప్లే స్కూల్ లో శనివారం శ్రీ కృష్ణా జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులు సాంప్రదాయ దుస్తులతో పాఠశాలకు హాజరై కనువిందు చేశారు. చిన్ని కృష్ణులు, గోపికల వేషధారణలతో విద్యార్థులు కోలాహలంగా కేరింతలు కొడుతున్న దృశ్యం కన్నుల పండుగగా ఆకట్టుకుంది. విద్యార్థులు ప్రదర్శించిన యశోదా,చిన్ని కృష్ణుల రూపకం, గోపికా కృష్ణుల నృత్యం ఆద్యంతం ఆకట్టుకున్నాయి. విద్యార్థులు ఉట్టి కొట్టడానికి ఉత్సాహంగా పోటీ పడటం అబ్బుర పరిచింది. స్కూల్ కరెస్పాండెంట్ బలుసు ప్రజ్ఞ మాట్లాడుతూ సంప్రదాయం తెలిసే విధంగా విద్యార్థుల్లో అవగాహన కోసం ఈ కార్యక్రమం నిర్వహించామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆపిల్ స్కూల్ కరెస్పాండెంట్ బలుసు ప్రజ్ఞ, ఉపాధ్యాయిని లు సుప్రియ, రేణుక, పూర్ణ, ఝాన్సీ,విజయదుర్గ, మానస, పాఠశాల వ్యవస్థాపకులు రంగామాస్టర్ పాల్గొన్నారు.

## నూతంగి వారి నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బోండా ఉమ, దారపనేని



**కనిగిరి ఆగస్టు 16 అంకుశం న్యూస్:** కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం తూర్పు కోడిగుడ్లపాడు గ్రామపంచాయతీ వాస్తవ్యులు నూతంగి వెంకట నరసింహారావు శ్రీమతి లక్ష్మి కుమారులు నందన్ చౌదరి, నిఖిల్ చౌదరి నూతనంగా నిర్మించిన గృహంలో గృహప్రవేశం చేసి శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించారు. ఈ వ్రతం లో విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు, కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పాల్గొని నూతంగి వెంకట నరసింహారావు కుటుంబ సభ్యులను అక్షింతలతో ఆశీర్వదించి, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయవాడ శ్రీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నూతంగి వెంకట నారాయణ దంపతులు, తూర్పు కోడిగుడ్లపాడు మాజీ సర్పంచ్ దారపనేని జనార్ధన్ రావు అండ్ బ్రదర్స్, మోపాడు తెలుగుదేశం పార్టీ నాయకులు గుర్రం వెంకటేశ్వర్లు, దారపనేని చిన చెన్నయ్య, తిరివీధి కేశవరావు, హరికృష్ణ, గుర్రం రామసుబ్బారావు, దేవరపు మాల్యాద్రి, గోగినేని వెంకటేశ్వర్లు, మిరియం సుబ్బరాయుడు అండ్ బ్రదర్స్, చెనికల మహేష్ అండ్ బ్రదర్స్, మానం మల్లికార్జునరావు అండ్ బ్రదర్స్ నూతంగి వారి కుటుంబ సభ్యులు, దేవరపు వారి కుటుంబ సభ్యులు, దారపనేని వారి కుటుంబ సభ్యులు, తిరి వీధి వారి కుటుంబ సభ్యులు,గడుపూటి వారి కుటుంబ సభ్యులు, గడ్డం వారి కుటుంబ సభ్యులు బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు భారీ సంఖ్యలో పాల్గొని నూతంగి నరసింహారావు కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపారు.

## తొలి ఏడాది పాలనలో సూపర్ సిక్స్ హామీలకు మంగళం

- ఉచిత బస్సు ప్రయాణమంటూనే ఆంక్షలా?
- వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి



**అంకుశం న్యూస్ అనంతపురం, ఆగస్టు 16 :** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ప్రసంగంలో ముఖ్యమంత్రి చంద్రబాబు దిగజారి మాట్లాడారని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. “సరసమైన ధరలకు నాణ్యమైన మద్యం ఇస్తున్నామనడం సిగ్గుచేటు..సీఎం స్థాయిలో ఉండి ఇలా మాట్లాడతారా? యువతకు మీరిచ్చే సందేశం ఇదేనా?” అని ప్రశ్నించారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల అమలులో వైఫల్యం చెందిన చంద్రబాబు ప్రతి విషయంలోనూ ప్రచార ఆర్భాటం చేసుకుంటున్నారని దుయ్యబట్టారు. శనివారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీలు కలిసి చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు కావస్తోందన్నారు. తొలి ఏడాది పాలనలో సూపర్ సిక్స్ హామీ ఒక్కటి కూడా అమలు చేయలేదన్నారు. రెండో ఏడాదిలో కోతలు, ఆంక్షలు పెట్టి పథకాలు అమలు ప్రారంభించారని విమర్శించారు. తొలి ఏడాది చంద్రబాబు ఇచ్చిన హామీల విలువ అక్షరాలా రూ.80 వేల కోట్లని తెలిపారు. ఆ మేరకు ప్రజలకు బాకీ పడ్డారని తెలిపారు. కూటమి రెండో ఏడాది పాలనలో అన్నదాత సుఖీభవ ప్రారంభిస్తే అందులోనూ కోతలు పెట్టారన్నారు. ఎన్నికలకు ముందు రూ.20 వేలు ఇస్తామని చెప్పి ఇప్పుడు కేంద్రంతో కలిపి రూ.20 వేలు అంటున్నారన్నారు. అన్నదాత సుఖీభవ పథకంలో 7 లక్షల మందికి కోత పెట్టారని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అని చెప్పి ఇప్పుడు ఆంక్షలు పెట్టడం దారుణమన్నారు. కనీసం తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో ఫ్రీబస్సు పథకం అమలు చేసినట్టుగా కూడా ఇక్కడ చేయడం లేదన్నారు. అంతర్ రాష్ట్ర సర్వీసులు, ఎక్స్‌ప్రెస్, నాన్‌స్టాప్, లగ్జరీ బస్సుల్లో ప్రయాణ సౌకర్యం కల్పించకపోవడం ఏంటని ప్రశ్నించారు. చివరకు తిరుమలకు వెళ్లేందుకు కూడా మహిళలకు అవకాశం లేకుండాపోయిందన్నారు. ఇదంతా ఎవరిని మోసం చేయడానికని ప్రశ్నించారు. ఆడబిడ్డ నిధి కింద 18 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరికీ నెలకు రూ.1500 ఇస్తామని చెప్పి ఇప్పటి వరకు ఈ పథకం ఊసే ఎత్తడం లేదని విమర్శించారు. నిరుద్యోగులకు ప్రతి నెలా రూ.3 వేల నిరుద్యోగ భృతి ఎప్పుడు ప్రారంభిస్తారని ప్రశ్నించారు. 50 ఏళ్లకే పింఛన్ అందిస్తానని హామీ ఇచ్చి ఇప్పటి వరకు ఒక్కరికీ ఇవ్వలేదన్నారు. కేవలం ఆర్భాట ప్రచారాల కోసమే చంద్రబాబు పరిమితం అవుతున్నారని మండిపడ్డారు.

**పోలీసుల ఉదాసీనత వల్లే శ్రావణి ఆత్మహత్య**

చంద్రబాబు పాలనలో శాంతిభద్రతలు క్షీణించాయని అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. ఐఏఎస్, ఐపీఎస్‌లు ప్రజాప్రతినిధుల చేతుల్లో కీలుబొమ్మలుగా మారారని ధ్వజమెత్తారు. “ఇటీవల అనంతపురంలో విద్యార్థిని తన్మయి హత్య జరిగింది. ఆ రోజు పోలీసులు సకాలంలో స్పందించి ఉంటే ఈరోజు తన్మయి బతికుండేది. ఈ ఘటనపై పెద్ద ఎత్తున ఆందోళనలు జరిగితే సీఐను సస్పెండ్ చేశారు. ఈ రోజు పోలీసుల ఉదాసీనత కారణంగా కళ్యాణదుర్గంలో వివాహిత శ్రావణి ఆత్మహత్య చేసుకుంది. ఆమె ఆడియో రికార్డులు వింటుంటే మనసుకు ఆవేదన కలుగుతోంది. శ్రావణి దీనస్థితిలో మాట్లాడింది. కళ్యాణదుర్గం నియోజకవర్గ కేంద్రంలో డీఎస్పీ, సీఐ వంటి ఉన్నతాధికారులు ఉంటారు. తన కుటుంబంలోని పరిణామాలను పోలీసుల దృష్టికి తీసుకెళ్లినా స్పందించలేదని శ్రావణి ఆడియో ద్వారా స్పష్టమవుతోంది. పైగా తెలుగుదేశం పార్టీ నాయకులు కూడా న్యాయం చేయలేదని ఆమె చెప్పింది. మరీ ఇంత దారుణమా? పోలీస్ ఉన్నతాధికారులతో మాట్లాడితే అక్కడున్న అధికారులు విచారణ చేస్తారని చెబుతున్నారు.

## స్వాతంత్రదినోత్సవ రోజు బీసీ మహిళా సర్పంచ్ ను అవమానించడం దారుణమైన సర్య-మాజీ ఎమ్మెల్యే సత్తి

- మహిళా సర్పంచ్ కి ఎమ్మెల్యే క్షమాపణ చెప్పాలని మాజీ ఎమ్మెల్యే డిమాండ్



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఆగస్టు 16:** స్వాతంత్ర్య దినోత్సవ వేళ బీసీ మహిళా సర్పంచ్ ను అవమానించడం దారుణమని అనపర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి ఆగ్రహం చేశారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవాన్ని దేశమంతా పండగ వాతావరణంలో జరుపుకొంటుంటే పొలమూరు సర్పంచ్ ను మాత్రం స్థానిక ఎమ్మెల్యే అవమానించారని ఆరోపించారు. గ్రామంలో ప్రతి ఏటా సచివాలయం-1 వద్ద జెండా వందనం జరిగేదన్నారు. ఈసారి దానికి విరుద్ధంగా, ఉద్దేశపూర్వకంగా సచివాలయం-2 లో ఏర్పాటు చేశారన్నారు. ఆ కార్యక్రమానికి సర్పంచ్ ను కనీసం ఆహ్వానించకుండా అవమానించారన్నారు. ఎప్పుడూ స్థానిక ప్రజాప్రతినిధులకే ప్రాధాన్యతనిస్తానని చెప్పే ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి ఈ పొరపాటుకు క్షమాపణ చెప్పాలని మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి డిమాండ్ చేశారు

## అనపర్తి నియోజకవర్గ సొసైటీ చైర్మెన్ల ను అభినందించి, సత్కరించిన ఎమ్మెల్యే నల్లమిల్లి

- అనంతరం ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలియచేసిన సొసైటీ చైర్మెన్లు



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఆగస్టు 16:** అనపర్తి మండలం రామవరంలో ఎమ్మెల్యే నల్లమిల్లి ని మర్యాద పూర్వకంగా కలిసిన వివిధ మండలాల సొసైటీ చైర్మన్లు పెదపూడి సొసైటీ చైర్మన్ గా పుట్టా గంగాధర్ చౌదరి,ఏపీ త్రయం సొసైటీ చైర్మన్ గా కొర్ల సత్యనారాయణ, పైన సొసైటీ చైర్మన్ గా తిబిరిశెట్టి ఆదినారాయణ,కాంద్రేగుల సొసైటీ చైర్మన్ గా పేకెటి మాధవరావు,పొలమూరు సొసైటీ ఛైర్మన్ గా సబ్బెళ్ళ సత్యనారాయణరెడ్డి సొసైటీ సభ్యులు నియమితులైన సందర్భంగా కూటమి నేతల ఆధ్వర్యంలో వారందరినీ సత్కరించి, శుభాకాంక్షలు తెలిపిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. అనంతరం ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలియచేసి, సత్కరించిన వారిలో పెదపూడి సొసైటీ చైర్మన్ పుట్టా గంగాధర్ చౌదరి,ఏపీ త్రయం సొసైటీ చైర్మన్ కొర్ల సత్యనారాయణ, పైన సొసైటీ చైర్మన్ తిబిరిశెట్టి ఆదినారాయణ, కాంద్రేగుల సొసైటీ చైర్మన్ పేకెటి మాధవరావు, పొలమూరు సొసైటీ ఛైర్మన్ సబ్బెళ్ళ సత్యనారాయణరెడ్డి, సొసైటీ సభ్యులు ఉన్నారు.

## సీఎం భద్రతా అధికారి ఎస్పి చెన్నుపాటి భద్రయ్యకు రాష్ట్రపతి ప్రతిష్టాత్మక పథకం



**అంకుశం ప్రతినిధి అమరావతి, ఆగష్టు 16:** పోలీసు శాఖలో విశిష్టమైన సేవలు అందించి, భద్రతా విధుల్లో అద్భుత ప్రతిభ చాటిన ఎస్పి చెన్నుపాటి భద్రయ్యకు రాష్ట్రపతి ప్రతిష్టాత్మక పోలీస్ మెడల్ లభించింది. ఈ ఏడాది దేశవ్యాప్తంగా కేంద్ర హోంశాఖ శౌర్య సేవా పతకాలను ప్రధానం చేయగా, రాష్ట్రానికి చెందిన ఇద్దరు అధికారుల్లో భద్రయ్య ఒకరు. గత పదేళ్లలో ఎనిమిది సంవత్సరాలు వరుసగా అత్యున్నత సేవలకుగాను గుర్తింపు పొందిన ఆయన, ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యక్తిగత భద్రతా ముఖ్య అధికారి హోదాలో కొనసాగుతున్నారు. ప్రకాశం జిల్లా అద్దంకి మండలం బొమ్మనంపాడు గ్రామం లో సాధారణ రైతు కుటుంబంలో జన్మించిన భద్రయ్య స్వయం కృషితో అంచలంచలుగా ఎదిగారు. ఈయన తల్లిదండ్రులు ఆదెయ్య, అలివేలమ్మలకు నలుగురు కుమారులు, కుమార్తె సంతానం కాగా భద్రయ్య అందరికంటే చిన్నవాడు. స్వయంకృషితో ఎదిగిన భద్రయ్య 1991లో పోలీసు శాఖలో చేరి, సున్నితమైన, సంక్లిష్టమైన విధులను సమర్థవంతంగా నిర్వహించారు. ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ విభాగంలో కీలక బాధ్యతలు, పుష్కరాలు, రాజధాని అమరావతి శంఖుస్థాపన, అంతర్జాతీయ సదస్సులు, బాంబు నిర్వీర్యం వంటి విభాగాల్లో ప్రతిభ చాటారు. అమెరికా, యుపి రాష్ట్రాల్లో ప్రత్యేక శిక్షణ పొందిన ఆయన, ఆల్ ఇండియా పోలీస్ డ్యూటీ మీట్‌లో చాంపియన్‌గా నిలిచి, రెండు బంగారు పతకాలు గెలుచుకున్నారు. భద్రయ్య గౌరవానికి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, సహచర అధికారులు అభినందనలు తెలియజేశారు.

## మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజపేయి వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే నల్లమిల్లి



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఆగస్టు 16:** అనపర్తి మండలం రామవరంలో పరిణతి చెందిన రాజకీయ నైపుణ్యంతో, విప్లవాత్మక నిర్ణయాలతో దేశాన్ని అభివృద్ధి వైపుగా నడిపించిన నాయకుడు, మాజీ ప్రధానమంత్రి, భారతరత్న అటల్ బిహారీ వాజపేయి వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనపర్తి నియోజకవర్గ సొసైటీ చైర్మెన్ల ను అభినందించి, సత్కరించిన ఎమ్మెల్యే నల్లమిల్లి

అనంతరం ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలియచేసిన సొసైటీ చైర్మెన్లు



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఆగస్టు 16:** అనపర్తి మండలం రామవరంలో ఎమ్మెల్యే నల్లమిల్లి ని మర్యాద పూర్వకంగా కలిసిన వివిధ మండలాల సొసైటీ చైర్మన్లు పెదపూడి సొసైటీ చైర్మన్ గా పుట్టా గంగాధర్ చౌదరి,ఏపీ త్రయం సొసైటీ చైర్మన్ గా కొర్ల సత్యనారాయణ, పైన సొసైటీ చైర్మన్ గా తిబిరిశెట్టి ఆదినారాయణ,కాంద్రేగుల సొసైటీ చైర్మన్ గా పేకెటి మాధవరావు,పొలమూరు సొసైటీ ఛైర్మన్ గా సబ్బెళ్ళ సత్యనారాయణరెడ్డి సొసైటీ సభ్యులు నియమితులైన సందర్భంగా కూటమి నేతల ఆధ్వర్యంలో వారందరినీ సత్కరించి, శుభాకాంక్షలు తెలిపిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. అనంతరం ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలియచేసి, సత్కరించిన వారిలో పెదపూడి సొసైటీ చైర్మన్ పుట్టా గంగాధర్ చౌదరి,ఏపీ త్రయం సొసైటీ చైర్మన్ కొర్ల సత్యనారాయణ, పైన సొసైటీ చైర్మన్ తిబిరిశెట్టి ఆదినారాయణ,కాంద్రేగుల సొసైటీ చైర్మన్ పేకెటి మాధవరావు,పొలమూరు సొసైటీ ఛైర్మన్ సబ్బెళ్ళ సత్యనారాయణరెడ్డి, సొసైటీ సభ్యులు ఉన్నారు.

# జిల్లా వ్యాప్తంగా కార్డెన్ సెర్చ్ ఆపరేషన్లు





- ఇళ్లు, దుకాణాలు, పరిసర ప్రాంతాలలో విస్తృత తనిఖీలు
- రౌడీషీటర్లు, ట్రబుల్ మాంగర్స్, పాత కేసుల్లోని నిందితులపై ప్రత్యేక దృష్టి
- జిల్లా ఎస్పీ పి జగదీష్

**అంకుశం క్రైమ్ న్యూస్ అనంతపురం ఆగస్టు 16** :అనంతపురం జిల్లా వ్యాప్తంగా కార్డెన్ సెర్చ్ ఆపరేషన్లు నిర్వహిస్తున్నామని అన్ని ప్రాంతాల్లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఇల్లు దుకాణాలు పరిసర ప్రాంతాలు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తూ రౌడీషీటర్లకు పాత కేసు నిందితులకు ప్రత్యేక కౌన్సిలింగ్ ఇస్తున్నామని వారిపై కఠినంగా వ్యవహరిస్తామని అనంతపురం జిల్లా ఎస్పీ పి జగదీష్ అన్నారు జిల్లా వ్యాప్తంగా పోలీసులు ఆయా పరిధుల్లో కార్డెన్ సెర్చ్ ఆపరేషన్లు నిర్వహించారు. జిల్లాలోని పలు సమస్యాత్మక గ్రామాలు/కాలనీలలో ఈరోజు తెల్లవారుజామున నుండీ విస్తృత తనిఖీలు చేపట్టారు. ఫుట్ పెట్రోలింగ్, గ్రామస్తులతో సమావేశాలు నిర్వహించి గంజాయి- అనర్థాలు, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల నియంత్రణ, క్రైం అగనెస్ట్ ఉమెన్ , శక్తి యాప్ , డయల్ - 100, సిసి కెమేరాల ప్రాముఖ్యత, తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని చైతన్యవంతుల్ని చేస్తున్నామని జిల్లా ఎస్పీ జగదీష్ అన్నారు. అంతేకాకుండా... రౌడీషీటర్లు, ట్రబుల్ మాంగర్స్, అనుమానితులు మరియు పాత కేసుల్లోని నిందితులపై ప్రత్యేక నిఘా వేసి ముందస్తు జాగ్రత్తలు చేపట్టారు. గ్రామాలలో బెల్టు దుకాణాలు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని జగదీష్ తెలిపారుఆయా గ్రామాలలో ప్రజలకు సూచించారు. గంజాయి, కర్నాటక మద్యం, నాటు సారా, గుట్కా నియంత్రణ కోసం అనుమానితుల/ పాత కేసుల్లోని నిందితుల ఇళ్లల్లో... పశువుల పాకలు, గడ్డి వాము ప్రాంతాలు, దుకాణాలు, బడ్డీ కొట్లలో క్షుణ్ణంగా తనిఖీలు కొనసాగించారు. అక్రమ మద్యం జోలికెళితే చర్యలు తప్పవని హెచ్చరికలు జారీ చేశారు. పాత కేసుల్లో నిందితులతో సమావేశమై పాత పంథా కొనసాగించకుండా సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు. బెల్టు దుకాణాలు నిర్వహించి మద్యం విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని పోలీసులు ఆయా గ్రామాలలో తెలియజేశారు



# మనిషి జీవితానికి నేత్రాలే వెలుగు

- నేత్ర వైద్య శిబిరాలు ఏర్పాటు అభినందనీయం.
- మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి





**అంకుశం ప్రతినిధి పుట్టపర్తి ఆగస్టు16:** ప్రతి మనిషికి కళ్లు ఎంతో ప్రధానమైనవని మన జీవితాలకు ఆ నేత్రాలే వెలుగులని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత నేత్ర వైద్య శిబిరాలు నిర్వహించడం ఎంతో అభినందనీయమని మాజీ మంత్రి ఉచిత కంటి వైద్య పరీక్షల నిర్వాహకులను కొనియాడారు. పుట్టపర్తి మండలంలోని జగరాజు పల్లి లో ప్రభాస్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ సహకారంతో సంస్థ ప్రతినిధి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి మనిషికి నేత్రాలు ఎంతో ముఖ్యమైనవి అన్నారు. మనిషికి కళ్ళు లేకపోతే జీవితమంతా అంధకారమే అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నిత్యం బిజీగా గడుపుతూ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తూ గడుపుతున్న ప్రజలకు ఆరోగ్యం పై అవగాహన కల్పించడానికి ఇలాంటి వైద్య శిబిరాలు ఎంతో దోహదపడతాయన్నారు. బెంగళూరుకు చెందిన మంజునాథ నేత్రాలయం వారి సహకారంతో ఈరోజు జగరాజుపల్లికి చెందిన ప్రభాస్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ప్రతినిధి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో వైద్యులు అనిల్ కుమార్ ,సికిందర్ తోపాటు మరికొంత మంది వైద్య బృందం సుమారు 127 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించడం ఎంతో అభినందించదగ్గ విషయమన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ఇలాంటి ఆరోగ్య వైద్య శిబిరాలు అందించేందుకు యువత ముందుకు రావాలని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పిలుపునిచ్చారు. అనంతరం సంస్థ ప్రతినిధి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, ఈ కంటి ఉచిత వైద్య శిబిరానికి 127 మంది హాజరయ్యారని, వీరిలో 37 మందికి కంటి వైద్య చికిత్సలు అవసరమని గుర్తించి వీరిని చికిత్స నిమిత్తం బెంగళూరులోని మంజునాథ నేత్రాలయ ఆసుపత్రికి పంపిస్తున్నట్లు వైద్యులు తెలిపారు. ఉచిత కంటి వైద్య శిబిరానికి భారీగా తరలి వచ్చి సహాయ సహకారాలు అందించిన గ్రామస్తులకు,స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంజునాథ నేత్రాలయ వైద్యులు మరియు స్కాట్లాండ్ , దక్షిణాఫ్రికాకు చెందిన అంగీలా డిక్సన్ , లలిత అనూఫ్ ,రేఖ, జగరాజుపల్లికి చెందిన టిడిపి నాయకులు మురళి ధర్ రెడ్డి, కూటమి పార్టీల నాయకులు కన్వీనర్ విజయ్ కుమార్, శ్రీరామ్ రెడ్డి ,బొమ్మయ్య ,శ్రీరాం నాయక్, స్థానిక టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ గౌతు లచ్చన్న జీవితం యువతకు స్ఫూర్తిదాయకం

- జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్

**అంకుశం ప్రతినిధిపుట్టపర్తి, ఆగస్టు 16:** స్వాతంత్ర్య సమరయోధుడు, రైతు ఉద్యమ కారకుడు, అణగారిన వర్గాల ఆశాజ్యోతి సర్దార్ గౌతు లచ్చన్న జీవితం యువతకు స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్ అన్నారు. శనివారం స్థానిక కలెక్టర్ కార్యాలయం మినీ కాన్ఫరెన్స్ హాలు నందు వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సర్దార్ గౌతు లచ్చన్న 116వ జయంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. స్వాతంత్ర్యోద్యమం, జమీందారీ వ్యతిరేక పోరాటం, హరిజన సేవ, మద్యపాన నిషేధం వంటి రంగాల్లో లచ్చన్న చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.సమాజంలోని పేద, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికై ఆయన జీవితాంతం శ్రమించారని గుర్తుచేశారు. ఆయన చూపిన ఆత్మీయత, త్యాగం, పోరాటస్ఫూర్తిని యువత తమ జీవితాలలో ఆచరించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. సర్దార్ గౌతు లచ్చన్న 1909 ఆగస్టు 16న అప్పటి మద్రాస్ ప్రెసిడెన్సీ, శ్రీకాకుళం జిల్లా బారువ గ్రామంలో చిట్టయ్య, రాజమ్మ దంపతులకు జన్మించారు. చిన్ననాటి నుంచే సామాజిక చైతన్యం కలిగి స్వాతంత్ర్యోద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. మహాత్మా గాంధీ నాయకత్వంలో ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమం, ఇతర ప్రధాన పోరాటాలలో పాల్గొన్నాడు. అతను బెర్హంపూర్, రాజమండ్రి జైళ్లలో కఠిన కారాగారవాసంతో పాటు అనేక సార్లు జైలు జీవితం అనుభవించాడు. అనేకసార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా సేవలందించారు. గిరిజన, రైతు, కూలీల హక్కుల కోసం నిరంతర పోరాటం చేసిన యోధుడు అని తెలిపారు.సర్దార్ గౌతు లచ్చన్న 2006 ఏప్రిల్ 19న కన్నుమూశారు. కానీ ఆయన చూపిన మార్గం, చేసిన త్యాగం, సాధించిన విజయాలు ఈ రోజు కూడా సమాజానికి దిశానిర్దేశం చేస్తూనే ఉన్నాయని ..ఆయన చూపిన మార్గంలో విద్యార్థులు, యువత అనుసరిస్తు సమాజ శ్రేయస్సు కు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమానికి ముందుగా.. కలెక్టర్ తదితరులు సర్దార్ గౌతు లచ్చన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి జిల్లా రివెన్యూ అధికారి సూర్యనారాయణ రెడ్డి, బిసి సంక్షేమ శాఖ అధికారి రాజేంద్ర కుమార్ రెడ్డి, ఏపీఎంఐపీ పీడి సుదర్శన్, సమాచార శాఖ సహాయ సంచాలకులు వేణుగోపాల్ రెడ్డి, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## కపిలేశ్వరస్వామివారి ఆలయంలో వేడుకగా ఆడికృత్తిక

**అంకుశం న్యూస్ తిరుపతి ఆగస్టు 16:** తిరుపతి శ్రీ కపిలేశ్వరస్వామివారి ఆలయంలో శనివారం ఆడికృత్తిక పర్వదినం వేడుకగా జరిగింది. ఈ సందర్భంగా ఉదయం శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారి ఉత్సవర్లకు స్నపనతిరుమంజనం నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, చందనం తదితర సుగంధ ద్రవ్యాలతో విశేషంగా అభిషేకం చేశారు. మధ్యాహ్నం మూలవర్లకు అభిషేకం నిర్వహించారు. సాయంత్రం 6 గంటలకు శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారి ఉత్సవర్లకు తిరువీధి ఉత్సవం నిర్వహిస్తారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ సుబ్బరాజు, సూపరింటెండెంట్ చంద్రశేఖర్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ బాలకృష్ణ, ఆలయ అర్చకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## తాళ్ళపాక శ్రీ సిద్ధేశ్వర స్వామివారి ఆలయంలో ముగిసిన పవిత్రోత్సవాలు

**అంకుశం న్యూస్ తిరుపతి ఆగస్టు 16:** అన్నమయ్య జిల్లా తాళ్ళపాకలోని శ్రీ సిద్దేశ్వర స్వామివారి ఆలయాలలో గత మూడు రోజులుగా జరుగుతున్న పవిత్ర ఉత్సవాలు శనివారం ఉదయం మహా పూర్ణాహుతితో ఘనంగా ముగిశాయి. ఇందులో భాగంగా ఉదయం 7 గంటలకు శ్రీ కామాక్షి సమేత శ్రీ సిద్దేశ్వర స్వామివారికి యాగశాలలో వేదిక కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో నిత్య హెూమం, పవిత్ర పూజ, పరివార దేవతలకు పవిత్ర సమర్పణ, మహా పూర్ణాహుతి జరిగింది.సాయంత్రం 5 గంటలకు గ్రామోత్సవం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ హనుమంతయ్య, టెంపుల్ ఇన్స్పెక్టర్ దిలీప్, ఆలయ అర్చకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఆగస్టు 16, 17వ తేదీలలో రాజనాల బండ శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామివారి తిరునాళ్లు

**అంకుశం న్యూస్ తిరుపతి ఆగస్టు 16:** చిత్తూరు జిల్లా, చౌడేపల్లి మండలంలోని రాజనాల బండ గ్రామంలో వెలసిన శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామివారి ఆలయంలో ఆగస్టు 16, 17వ తేదీల్లో తిరునాళ్లు అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా ఆగస్టు 16వ తేదీ ఉదయం 6 గంటలకు శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి వారికి అభిషేకం నిర్వహించారు. రాత్రి 8 గంటలకు అఖండ దీపారాధన జరగనుంది. రాత్రి 9 నుండి ఆగస్టు 17వ తేదీ ఉదయం 5 గంటల వరకు గ్రామోత్సవం నిర్వహించనున్నారు. ఆగస్టు 17వ తేదీ ఉదయం 8 నుండి 11 గంటల వరకు పరిసర గ్రామాల దేవతామూర్తులు రాజనాల బండ శ్రీ ఆంజనేయ స్వామివారి ఆలయానికి వేంచేపు చేస్తారు. మధ్యాహ్నం 12 నుండి 2 గంటల వరకు ఉట్లోత్సవం నిర్వహిస్తారు.

## తిరుపతిలో ట్రాన్స్‌జెండర్‌లే ఆవిష్కరించిన కత్తిమండ ప్రతాప్ ట్రాన్స్ పుస్తకం



**అంకుశం న్యూస్ తిరుపతిఆగస్టు 16:** ప్రముఖ రచయిత, కవిసారథి డైనమిక్ రైటర్ కత్తిమండ ప్రతాప్ రాసిన "ట్రాన్స్ జెండర్ ట్రూ స్టోరీ" (అతడు -ఆమె ) పుస్తకం శనివారం తిరుపతిలో ట్రాన్స్‌జెండర్ కమ్యూనిటీ ప్రతినిధులుఆవిష్కరించారు. పుస్తకావిష్కరణలో పాల్గొన్న ట్రాన్స్‌జెండర్‌లు భావోద్వేగంతో మాట్లాడారు. "ఇది మా కోసం రాసిన పుస్తకం. మేము ఎదుర్కొంటున్న బాధలు, సమాజం చూపుతున్న వివక్ష, మగాడిగా పుట్టి అమ్మాయిగా జీవించాల్సి వచ్చిన ఆవేదన - ఇవన్నీ కళ్ళకు కట్టినట్టు ప్రతాప్ వర్ణించారు. మా కష్టాలు, మా కలలు, మా గౌరవం... అన్నింటినీ సమాజం ముందుంచిన గొప్ప రచన ఇది" అని తెలిపారు. "హర్షిణి కథ కేవలం ఒకరి జీవితకథ కాదు, ఇది ప్రతి ట్రాన్స్‌జెండర్ మనసులో మోగే నొప్పి, గౌరవం కోసం జరిగే పోరాటం, సమాజం మారాలని చెప్పే చైతన్య గళం. ఈ పుస్తకం ద్వారా వారి జీవన గాథకు సాహిత్య రూపం ఇచ్చి, సమాజానికి అద్దం పట్టాలని ప్రయత్నించారని అన్నారు . ఇది కన్నడ భాషలో కూడా రావడం ఆనందంగా ఉందన్నారు. ఈ పుస్తకం ట్రాన్స్‌జెండర్ హక్కుల చరిత్రలో ఒక ప్రధాన ఘట్టంగా పేర్కొన్నారు. ప్రతాప్ మా భావోద్వేగాలను అర్థం చేసుకుని కంటతడి పెట్టేలా ఈ పుస్తకం రాసారని, రచయితకు అభినందనలు తెలిపారు. తిరుపతిలో జరిగిన ఈ ఆవిష్కరణ కార్యక్రమం ట్రాన్స్‌జెండర్ గౌరవయాత్రలో ఒక ప్రేరణాత్మక అడుగుగా నిలిచింది. హాసిని మాలిక్ , అను మాలిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో చల్లగొల్ల హేమా నవీన్ , నందిని , సుప్రియ , కరిష్మా , జెస్సికా , చందు , లిఖిత తదితరులు పేర్కొన్నారు .

## జన్మాష్టమి వేడుకల్లో పాల్గొన్న దగ్గుపాటి ప్రసాద్

శ్రీకృష్ణునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన దగ్గుపాటి



**అంకుశం న్యూస్ అనంతపురం ఆగస్టు 16:** శ్రీకృష్ణుడి బోధనలు విశ్వమంతటికీ అనుసరణీయమని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. నగరంలో జరిగిన శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. అరవింద్ నగర్ లో కృష్ణ భక్తులు ఏర్పాటు చేసిన మండపాన్ని ఆయన సందర్శించారు. అక్కడ శ్రీకృష్ణునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆధ్యాత్మికత, భక్తి భావం పెంపొందించేలా కార్యక్రమాలు చేస్తున్నారని నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ అనంతపురం అర్బన్ నియోజకవర్గ ప్రజలకు శ్రీకృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలిపారు. కృష్ణుడి అవతారం ఎంతో మహోన్నతమైనదని.. అందులో నుంచి స్ఫూర్తి పొందే అంశాలు చాలా ఉన్నాయన్నారు. భక్తి, ప్రేమ, శాంతి, సత్యం, సహనం వంటి విలువలను పెంపొందించుకోవాలన్నారు. భగవద్గీతలో కృష్ణుడు బోధించిన మార్గంలో ధర్మం, కర్మ, జ్ఞానం, భక్తి ఉన్నాయన్నారు. ఇవి జీవితాన్ని మెరుగుపరచడానికి, జీవితంలో ఎదురయ్యే వివిధ సమస్యలకు పరిష్కారాలను సూచిస్తాయన్నారు. ఆయన బోధనలు కేవలం మతపరమైనవి మాత్రమే కాకుండా, నైతికత, సామాజిక, వ్యక్తిగత జీవితానికి కూడా మార్గదర్శకాలుగా ఉంటాయని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు మల్లికార్జున, ఇందిరమ్మ, చంద్రకళ, చంద్రశేఖర్, జయప్రకాష్, జస్వంత్ వ్యాస్ తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు సందర్భంగా విద్యార్థినికి నాయుడు మెమోరియల్ ట్రస్ట్ ఆర్థిక సాయం



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఆగస్టు 16:** స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని కొంకుదురు ఉన్నత పాఠశాలలో ఘనంగా వేడుకలు నిర్వహించబడినవి. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా పాఠశాల పూర్వ విద్యార్థిని కురందాసు గణేశ్వరి తన విజయప్రయాణాన్ని పాఠశాల ముందు వివరించింది. ఆమె 2022లో ఈ పాఠశాలలో 10వ తరగతి పూర్తి చేసి, ప్రస్తుతం ఆదిత్య విశ్వవిద్యాలయం, సూరంపాలెం లో B.Tech చదువుతోంది. గణేశ్వరి గత మూడు సంవత్సరాలుగా మాదిరెడ్డి జగన్నాథ రావు నాయుడు మెమోరియల్ ట్రస్ట్, హైదరాబాద్ నుండి సంవత్సరానికి 25,000 ఆర్థిక సహాయం అందుకుంటోంది. ట్రస్ట్ ఆమె B.Tech పూర్తయ్యే వరకు ఈ సహాయాన్ని కొనసాగించనున్నది. ఈ ఆర్థిక సహాయం ఆమె విద్యాభ్యాసానికి ఎంతో ఉపయోగపడిందని, భవిష్యత్తులో మంచి ఉద్యోగం పొందాలని లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు గణేశ్వరి తెలియజేసింది. ప్రత్యేకంగా ఆమె తన హిందీ ఉపాధ్యాయురాలు శ్రీమతి శిరీష మేడం కి కృతజ్ఞతలు తెలియజేశారు, ఆమె ఈ ఆర్థిక సహాయం పొందడంలో కీలకపాత్ర పోషించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లిపూడి శ్రీనివాస్ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ సత్తి వీరమణి రాజా , బిక్కవోలు జెడ్.పి.టి.సి. రొంగల పద్మావతి, నీటిపారుదల సంఘం అధ్యక్షుడు కొవ్వూరి వేణు గోపాల్ రెడ్డి, గ్రామ సొసైటీ అధ్యక్షుడు చింతా శ్రీనివాస రెడ్డి, గ్రామ ఎం.పి టి.సి.సభ్యులు నల్లమిల్లి అమ్మిరెడ్డి, పి.వి.సత్యనారాయణ రెడ్డి(పి.వి), గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

## నూర్ మహమ్మద్పై దేశద్రోహం కేసు



ధర్మవరానికి షేక్ నూర్ మహమ్మద్పై పోలీసులు ఉపాయాక్ట్, దేశద్రోహం కేసులు నమోదు చేశారు. దాదాపు 29 ఉగ్రవాద సంస్థలకు చెందిన వాట్సాప్, ఫేస్బుక్ గ్రూపుల్లో కీలక సభ్యుడిగా నూర్ ఉన్నట్లు పోలీసులు తేల్చారు. యువతను ఉగ్రవాదం వైపు ప్రేరేపించే సందేశాలు పెట్టినట్లు గుర్తించారు. కాసేపట్లో కదిరి కోర్టులో హాజరు పరచనున్నారు.